క్లుప్తంగా

నేడు భువనగిరి కోట వద్ద స్వచ్ఛ సర్వేక్షణ్

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కోట వద్ద స్వచ్ఛ భారత్ చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ క్లీనింగ్ అవార్డ్ అందజేస్తామని పేర్కొన్నారు.

ఆంగ్ల సాహిత్య ప్రాముఖ్యతపై ఉపన్యాసం

భువనగిరి: పట్టణంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి డిగ్రీ కళాశాలలో గురువారం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ది వాల్యూ ఆఫ్ లిటరేచర్ ఇన్ లెర్నింగ్ ప్రాసెస్‌పై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆంగ్ల సాహిత్యం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఆంగ్ల విభాగం అధిపతి సుధా, కెప్టెన్ బోడ జగన్నాథ్, బాల్‌రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎల్‌పీఓ విచారణ

మోటకొండూర్: మోటకొండూర్ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అవినీతి అక్రమాలకు పాల్పడారని ఆరోపిస్తూ మాజీ ఉపసర్పంచ్, పలువురు వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో గురువారం డీఎల్‌పీఓ యాదగిరి సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. జీపీ రికార్డులను పరిశీలించి డీపీఓకు నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, ఎంపీఓ, వార్డు సభ్యులు ఉన్నారు.

రైల్వే గేట్ సమస్యలు పరిష్కరించాలి



సంతకాల సేకరణ నిర్వహిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: అర్బన్‌కాలనీకి వెళ్లే దారిలో రైల్వే గేట్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ మాట్లాడుతూ 1990లో అప్పటి హోంశాఖ మంత్రి మాధవరెడ్డి హయాంలో అర్బన్‌కాలనీని ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ఈ రైల్వే గేటు సమస్య ఉన్నదని తెలిపారు. రైల్వే గేటు పడడంతో దాదాపు 45 నిమిషాల గేటు మూసి వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అభిలాష్, నాయకులు సోమన సబిత, పుట్ట రమేష్, మల్లేశం, సాయికిరణ్, బాలకుమార్, కృపాకర్, కౌశిక్, సాయిరాం, సుదర్శన్ ఉన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



భువనగిరిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న క్లబ్ సభ్యులు

భువనగిరి: వాసవీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గంజ్ ఏరియాలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆకుల రమేష్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల శ్రీనివాస్, కోశాధికారి కటకం కృష్ణ, మాజీ అధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, పసుపునూరి మనోహర్, మంచికంటి రవి, పాలకుర్తి వేణు మాదవ్, చీకటిమల్లు రాములు, ఉపాధ్యక్షులు వెంకన్న, మహేష్, సభ్యులు హనుమంతు, శ్రీను, నవీన్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పోలిశెట్టి నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు మురారిశెట్టి మల్లేశం, నాయకులు దాచ శ్రీహరి, మొలుగు మల్లేశం, గందె సత్యనారాయణ, మురారిశెట్టి ప్రభాకర్, దాచ నగేష్, దాచ రమేష్, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చిమిర్యాల వాసికి విశిష్ట సేవా జ్యోతి పురస్కారం

సంస్థాన్ నారాయణపురం : అమ్మ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను చిమిర్యాల గ్రామానికి చెందిన దండిగుల నగేష్‌కు విశిష్ట సేవా జ్యోతి పురస్కారం అందుకున్నారు. మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మహిళా సేవ సేవా సమితి అధ్యక్షురాలు పారుపెల్లి సంధ్యలక్ష్మి, సినీ నటి పూనమ్ కౌర్ అవార్డు అందజేశారు.

ఫ్లెక్సీలపై పట్టింపులేదు!

- మున్సిపాలిటీలో అమలు కాని ఫ్లెక్సీల నిషేధం
- పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పేరుకే స్వచ్ఛ పట్టణం. క్షేత్ర స్థాయిలో అంతా అధ్వానం. ఎక్కడ చూసినా ఫ్లెక్సీల మయం. అంతేకాకుండా ప్రతీ దుకాణంలో ప్లాస్టిక్ సంచుల వాడకం పరిపాటిగా మారింది. అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి, జరిమానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా వాతావరణ కాలుష్య నియంత్రణకు ప్లాస్టిక్ బ్యాగులు వాడకం, ఫ్లెక్సీల ఏర్పాటుపై ప్రభుత్వం నిషేధించింది. కానీ రాజకీయ నాయకుల పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, సంబురాలు, జన్మదిన శుభాకాంక్షల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా వ్యాపార, వాణిజ్య ప్రచారానికి కూడా ఫ్లెక్సీలు పెడుతున్నారు. మున్సిపల్, ఇతర పట్టణాలు, ముఖ్య నగరాల్లో వాతావరణ సమతుల్యం కోసం ఫ్లెక్సీలు నిషేధించామని మంత్రి కేటీఆర్ 2018లో చెప్పారు. మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఆయా మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశారు. కానీ భువనగిరి మున్సిపాలిటీలో మాత్రం అమలు కావడం లేదు.



భువనగిరిలో ప్రధాన రోడ్డు వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

అనుమతి తప్పనిసరి

మున్సిపాలిటీల్లో ఏ ప్రాంతంలోనైనా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే మున్సిపల్ శాఖ అనుమతి తీసుకోవాలి. అయితే కేవలం హోర్డింగ్‌లు మినహా మిగితా చోట్ల రోడ్లకు ఇరువైపులా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టణంలోని మెయిన్ రోడ్డులోని డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు ఫ్లెక్సీల తాకిడి తప్పడం లేదు. రోడ్లపై దుకాణం ఎదుట ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు రాకపోకలు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఫ్లెక్సీలను కట్టడి చేయకపోతే వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.

ఫ్లెక్సీలను నియంత్రించాలి



భువనగిరి మున్సిపాలిటీలో చిన్నచిన్న సమావేశాలు, జన్మదిన వేడుకల్లో ఫ్లెక్సీలను స్వయంగా మున్సిపాలిటీ వారు నిషేధించినా అది అమలు కావడం లేదు. ఫ్లెక్సీల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి. గతంలో కొన్ని రోజు నిషేధించారు. కానీ తిరిగి యాథావిధిగా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం కూడా పెరిగింది.

– జయప్రకాశ్‌రావు, వినియోగదారుల సంక్షేమ మండలి జిల్లా అధ్యక్షుడు

మున్సిపల్ కార్యాలయంలో..

భువనగిరి మున్సిపాలిటీలో 2019లో ఫ్లెక్సీలను నిషేధిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. కానీ ఫ్లెక్సీలు నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారులు అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల బడ్జెట్ సమావేశంలోనూ, మహిళా దినోత్సవం, ఇంటి పన్ను చెల్లించాలని ప్రచార ఫ్లెక్సీని సైతం ఇన్‌వార్డులో ఏర్పాటు చేశారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో 24మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను అందజేశారు. అదేవిధంగా సంస్థాన్ నారాయణపురంలో 57 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను, తన సొంత డబ్బులతో చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీడీఓ రాములు, ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మర్రి వసంత, సామల భాస్కర్, కట్టెల భిక్షపతి తదితరులున్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

ఎల్‌ఓసీ అందజేత

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన జక్కుల సరితకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం నార్కట్‌పల్లిలోని తన నివాస గృహంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు. అదేవిధంగా సర్నేనిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంబబావిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చింతల రాంరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొని నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- జెడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

వలిగొండ: సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం వలిగొండ మండలంలోని వర్కటపెల్లి, గొల్లెపెల్లి, మొగిలిపాక గ్రామాల్లో నిర్మించిన కమ్యూనిటీ హాళ్లు, గోకారం, జాలుకాల్వ, గొల్లెపెల్లి గ్రామాల్లో డివీస్ లేబొరేటరీ సౌజన్యంతో నిర్మించిన సీసీ రోడ్లను వారు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. మొగిలిపాకలో పలు పార్టీలకు చెందిన 20 మంది, పలువురు మహిళలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మల్లేపెల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల్ నర్సింహ, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పనుమాటి మమత, ముద్దసాని కిరణ్‌రెడ్డి, గూడూరు శ్రీధర్‌రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, కీసర్ల సత్తిరెడ్డి, డేగల పాండు, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.



కమ్యూనిటీహాల్ ప్రారంభిస్తున్న ఎలిమినేటి సందీప్ రెడ్డి, చిత్రంలో కృష్ణారెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి

ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8గంటల నుంచే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. మొదటి రోజు 220 మంది విద్యార్థులకు 213 మంది హాజరుకాగా.. ఏడుగురు గైర్హాజరైనట్లు పరీక్ష నిర్వాహకులు తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి: భూదాన్‌పోచంపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 142 మందికి గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మోడల్ స్కూల్‌లో మాత్రం 168 మందికి అందరూ హాజరయ్యారని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ కోట విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.



సంస్థాన్ నారాయణపురం: సర్వేల్ గురుకులంలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

వలిగొండ : వలిగొండలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 167 మంది విద్యార్థులకు 162 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ తెలిపారు. లోతుకుంట మోడల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 198 మంది విద్యార్థులకు 188 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ రాము పేర్కొన్నారు.

మోత్కూరు: మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన (ఎ) కేంద్రంలో 317 మందికి అలాట్ చేయగా 307 మంది హాజరయ్యారని, 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఏజీఆర్ జస్టిస్ ప్రభ తెలిపారు. (బి) కేంద్రంలో 246 మంది అలాట్ చేయగా 242 మంది హాజరయ్యారని, నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ గణేష్‌కుమార్ తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్‌లో గురుకుల కళాశాలలో గురువారం నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలను గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు పరిశీలించారు.

ప్రభుత్వ ఆస్పత్రిపై నిర్లక్ష్యం సరికాదు

చౌటుప్పల్: చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రిపై నిర్లక్ష్యం సరికాదని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. 15మంది ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం ముగ్గురితో రోగులకు సేవలు అందించాలంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పలు అంశాలను సభలో ప్రస్తావించారు. ఇటీవల ప్రభుత్వాస్పత్రిలో ఓ గర్భిణి మృతిచెందిన ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం ఆరోపించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్‌డీఎఫ్, హెచ్‌ఎండీఏ నిధులు మండలానికి రాకుండా ఎటు వెళ్తున్నాయని అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. అదే విధంగా పరిశ్రమలకు సంబంధించిన సీఎస్సార్ నిధుల విషయంలో ప్రొటోకాల్ ఎక్కడిదని పలువురు సర్పంచ్‌లు నిలదీశారు. అయితే సీఎస్సార్ నిధులకు అధికారికంగా ప్రొటోకాల్ ఉండదని పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వాస్పత్రితో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాములు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భద్రయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

వైభవంగా తిరుమలనాథ స్వామి కల్యాణం

బొమ్మలరామారం: మండలంలోని చీకటి మామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారికి తిరుమంజనం, అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీదేవిభూదేవి సమేత శ్రీతిరుమలనాథ స్వామి వారి కల్యాణం జరిపించారు. కల్యాణ వేడుకలో 111 మంది దంపతులు భాగస్వాములయ్యారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, తహసీల్దారు పద్మసుందరి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, మచ్చ బల్‌రాం గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ బల్‌రామ్ పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు



కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారులు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌కు చెందిన పలువురు చిన్నారులు స్వామి సన్నిధిలో కూచిపూడి నృత్యం చేశారు. స్వామి వారి కల్యాణంలో చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చేనేత కార్మికులందరికీ పథకాలు అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి: గతంలో జియోట్యాగింగ్ ఇచ్చిన చేనేత కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని గురువారం చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ ఆధ్వర్యంలో జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా మంది కార్మికులకు స్మార్ట్‌ఫోన్లు లేవని, దీంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోడ దయానంద్, బొమ్మ హరిశంకర్, కటకం శ్యామ్, ఏర్వ నీలమ్మ తదితరులు ఉన్నారు. అదేవిధంగా చేనేత టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేష్ ఆధ్వర్యంలో చేనేత జౌళిశాఖ డీఓ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న చేనేత మిత్ర పథకం యాప్‌లో వార్పు, చీరె, మగ్గాల ఫొటోలను అప్‌లోడ్ చేయాలని నిబంధన కార్మికులకు శరాఘాతంగా మారిందని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు భారత లవకుమార్, మెరుగు శశికళ, సూరెపల్లి శ్రీనివాస్, యుగేందర్, కర్నాటి బాలరాజు, గోలి యాదగిరి, అంజయ్య, లక్ష్మణ్, బాలరాజు, కృష్ణ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఏడీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత సంఘం నాయకులు

టీఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి



భువనగిరిటౌన్: అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

భువనగిరిటౌన్: టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై సీబీసీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బుగ్గ నవీన్, ఈర్ల రాహుల్, శివ, సాయి, విఘ్నేష్, హరికృష్ణ ఉన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ప్రశ్న పత్రాలు లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్ డిఆండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

భువనగిరి: టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి అనితారామచంద్రన్‌లు పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోడ బుచ్చిబాబు, నల్లగొండ విభాగ్ ఎస్‌ఎఫ్‌డీ కన్వీనర్ సామల సాయి, నగర కార్యవర్గ సభ్యులు సాయికుమార్, అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం

అడ్డగూడూరు: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ ఆధ్వర్యంలో కిశోర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వడ్డెపల్లి రవి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గాదరి కిశోర్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపెల్లి సోమిరెడ్డి, మండల నాయకులు చిత్తలూరి సోమన్న, వల్లంభట్ల రవీందర్, సమ్మయ్య, కొడారి ఉపేందర్, జనార్దన్, కడారి రమేష్ పాల్గొన్నారు. కాగా.. మండల కేంద్రంలో చేపట్టిన నిరసనకు ముందస్తు అనుమతి తీసుకోలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



గాదరి కిశోర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సర్వసభ్య సమావేశంలో సమస్యల ఏకరువు

గుండాల : గుండాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ తాండ్ర అమరావతి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు సమస్యలు ఏకరువు పెట్టారు. మరణించిన రైతులకు బీమా రావడం లేదని సర్పంచ్ రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్ వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించారు. ఏఈఓలు క్షేత్ర స్థాయిలో పంటల నమోదును సక్రమంగా చేయకపోవడంతో రైతులు పంటలు అమ్ముకునే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం సభ దృష్టికి తీసుకొచ్చారు. క్లస్టర్‌కు ఒక్కరు చొప్పున ఏఈఓలు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఎందుకు చేయడం లేదంటూ ఎంపీపీ తాండ్ర అమరావతి వ్యవసాయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారాంపురం ఏఈఓ రాంసింగ్ విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఏఓను ఎంపీపీ ఆదేశించారు. మిషన్ భగీరథ పథకంలో గ్రామాలకు నీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని సభ్యులు ఆరోపించారు. కాగా.. సమావేశం జరుగుతుండగా అధికారులు వెళ్లిపోవడం కొసమెరుపు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దార సైదులు, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ బొంగు శ్రీశైలం, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఈలు దామోదర్, అనూష, ఏఓ లావణ్య, సీడీపీఓ జ్యోత్స్న, ఎంఈఓ శ్రీధర్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఏఓను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

ఉపాధ్యాయులుగా విద్యార్థులు



భువనగిరి: తాజ్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆత్మకూరు(ఎం): సర్వేపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో..

→ ఐలు ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం చౌటుప్పల్‌లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తడక మోహన్, జెల్ల రమేష్, నర్సింహ, ఖయ్యూం, ఊడుగు శ్రీనివాస్, తాడూరి పరమేష్, స్వామి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రీశైలం ఉన్నారు.

→ సీపీఐ సీనియర్ నాయకుడు మృతి

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో సీపీఐ సీనియర్ నాయకుడు తాల్లపెల్లి పాపయ్య(69) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గురువారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి జల్ది రాములు, గ్రామ శాఖ కార్యదర్శి తాల్లపల్లి నర్సయ్యలు పాపయ్య మృతదేహానికి నివాళులర్పించారు. వీరితో పాటు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు ఉన్నారు.

→ వృద్ధులకు చేతికర్రల పంపిణీ

ఆలేరు రూరల్: మండలంలోని కొలనుపాక మధిర గ్రామం రాజనగరంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు గురువారం చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి, సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

→ కాలువ తూముకు గేట్ ఏర్పాటు చేయాలి

వలిగొండ : మండలంలోని వివిధ గ్రామాల గుండా వెళ్తున్న ధర్మారెడ్డిపల్లి కాలువకు అడ్డంగా వేసిన

సంక్షిప్త సమాచారం

సిమెంట్ పైపులను వెంటనే తొలగించి, కాలువ తూముకు గేటు ఏర్పాటు చేయాలని గోకారం సీపీఎం గ్రామశాఖ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం గోకారంలో వారు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో మద్దెల రాజయ్య, తుర్కపల్లి సురేందర్, కవిడే సురేష్, సిర్పంగి శ్రీరాములు, పబ్బు నారాయణ, నారి రామస్వామి, యాదయ్య, నర్సింహ ఉన్నారు.

→ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి

చౌటుప్పల్: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరోజమ్మ అన్నారు. గురువారం స్థానిక బాలికల గురుకులంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం రూ.15.98 లక్షల విలువైన స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, వాటర్‌బాటిల్స్ అందజేశారు.

→ రోటరీ సేవలు మరింత విస్తృతం చేస్తాం

భువనగిరి: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు సామాజిక సేవలను మరింత విస్తృతం చేస్తామని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడు బంగారు శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని కృష్ణటాలెంట్ హైస్కూల్‌లో రోటరీ గవర్నర్3150 విజిటింగ్ సందర్భంగా నిరుపేదలకు తోపుడు బండ్లు, వృద్ధులకు చేతి కర్రలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి కరిపె నర్సింగ్‌రావు, ఎలక్ట్ అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, డాక్టర్ రఘు వెంకట సురేష్ కుమార్, కార్యదర్శి పలుగుల ఆగేశ్వర్‌రావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ బాలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

→ బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో ముత్యాల యాదయ్య ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కల్లు గీత కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 25వేల చెక్కును బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి యాదయ్య గురువారం అందజేశారు.

→ ఎల్‌ఓసీ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన పావిరాల రాజమల్లుకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లికి చెందిన మైసగోని లక్ష్మమ్మకు మంజూరైన రూ.18వేల చెక్కును బీఆర్‌ఎస్ వార్డు సభ్యుడు గోదాసు సీతయ్య, కోఆప్షన్‌సభ్యుడు రావుల శ్రీను అందజేశారు.

→ కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయ బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం రెండోరోజు కొనసాగాయి. ఈ సందర్భంగా పంచామృత అభిషేకాలు, ధ్వజారోహణం, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, దేవాలయ అధ్యక్షుడు సుర్కంటి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

ఆత్మకూరు(ఎం): తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన బీజేవైఎం మండల అధ్యక్షుడు పొనగాని రవీందర్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. గురువారం తుక్కాపురంలో నిర్వహించిన రవీందర్ గౌడ్ దశదిన కర్మలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు కల్లెం రవీందర్, గజరాజు కాశీనాథ్, బండి ఉప్పలయ్య, దయ్యాల కుమారస్వామి, నర్రాముల లింగయ్య, పైళ్ల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.